# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 6-12-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:96 పేజీలు:6 వెల: రూ.1/-


**నేటి కందం- నేటికి అందం**

అసమాన దేశభక్తికి
వసివాడని రూపమనుచు వందన మిడుచున్
రసికతతో జరుపవలయు
రసవత్తరమైన పౌర రక్షణ దినమున్

(డిసెంబరు 6 పౌర రక్షణ దినం)



-రాధశ్రీ

**చురక**

కుట్రలు కుతంత్రాలు
కేసులన్నీ మామూలే
నిన్న వాళ్లు నేడు వీళ్లు
నిత్య రాజకీయములే
నిజమున్నా లేకున్నా
నేతలకు ఫికరెందుకు
నిలువవు కదా కోర్టుల్లో
నీతిమాటలింకెందుకు



-వేల్పుల నారాయణ
9440433475

# ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం - రేవంత్ రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 5:ఆత్మగౌరవంతో బతకాలనేది పేదల కల అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ను ఇవాళ సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ? "రోటీ, కపడా, ఔర్ మకాన్ అనేది ఇందిరమ్మ నినాదమన్నారు. ఇల్లు, వ్యసాయ భూమిని ప్రజలు ఆత్మగౌరవంగా భావిస్తామని పేర్కొన్నారు. అందుకే ఇందిరాగాంధీ దశాబ్దాల క్రితమే ఇళు ్ల, భూపంపిణీ పథకాలను ప్రారంభించారని గుర్తు చేశారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ.. ఇందిరమ్మ కాలనీ లేని ఊరు లేదన్నారు.

రూ. 10వేలతో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇవాళ రూ. 5లక్షలకు చేరుకుందన్నారు రేవంత్. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ. 5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన వారికే ప్రభుత్వ ఇల్లు చెందాలనేది ఈ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. గతంలో కేసీఆర్ రద్దు చేసిన గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించామని అంటూ.. తొలి దశలో 4.50లక్షల ఇళ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు ఇచ్చాం" అని రేవంత్ అన్నారు.

కాగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం మొబైల్ యాప్ ద్వారా శుక్రవారం నుంచి లబ్ధిదారుల పేర్లను నమోదు చేయనున్నారు. ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్ ఏర్పాటు చేయనున్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేయనున్నారు. నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ట్రాన్స్ జెండర్లకు తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. గ్రామసభల్లో ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల ఎంపిక చేయనున్నారు.

**మమ్మల్ని ఇరుకున పెట్టండి..**

ప్రభుత్వానికి విపక్షాలు సూచనలు ఇచ్చే సంప్రదాయం గతంలో ఉండేదని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఆ సంప్రదాయాన్ని ఇప్పుడు దెబ్బతీస్తున్నారన్నారు. పాలక, ప్రతిపక్షాలు శత్రుపక్షాలు అన్నట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. పాలక, ప్రతిపక్షాలు కలిస్తేనే ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో ఇరుపక్షాలకు సమాన ప్రాధాన్యం ఉంటుందన్నారు. పెద్దమనిషిగా కేసీఆర్ సూచనలు చేయాలని హితువు పలికారు. "మాకేవిూ భేషజాలు లేవు.. పాలక పక్షాన్ని ప్రశ్నించండి. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలి. అవసరమైన సూచనలు చేయాలి" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్.. తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు..

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పాఠశాల్లలో తప్పని సరిగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించింది. భోజనం వికటించిన విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలకు సంబంధించిన నివేదిక సమర్పించాలంటూ విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. కేసు విచారణ సందర్భంగా భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలు ఏర్పాటు చేసిందని ధర్మాసనానికి ఏఏజీ వివరణ ఇచ్చారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేశామని చెప్పారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40శాతం పెంచినట్లు తెలిపారు. పిటిషర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రధానవంతి పోషణ్ పథకం కింద గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాల్సి ఉందని.. కమిటీల పర్యవేక్షణ సరిగా లేపకపోవడం వల్లే భోజనం వికటించే ఘటనలు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కమిటీలు సరిగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనికి ఏఏజీ కమిటీ అన్ని బాగానే పని చేస్తున్నాయని బదులివ్వగా.. హైకోర్టు వివరాలను నమోదు చేసుకున్నది.

# తల తాకట్టు పెట్టి అయినా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం- మంత్రి పొంగులేటి




హైదరాబాద్, డిసెంబర్ 5:రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా ఇచ్చిన హామీ మేరకు తల తాకట్టు పెట్టి అయినా అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేదవాడు అయితే చాలు.. పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని పేర్కొన్నారు.. హైదరాబాద్ కలెక్టరేట్ లో ఇవాళ జరిగిన ఒక కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రతి పేదవాడికి సొంతిల్లు అనేది ఒక డ్రీమ్.. ఈరోజు ఇళ్లు పొందిన లబ్ధిదారుల ఆనందం చూస్తుంటే ఇంతకంటే మంచి కార్యక్రమం ఉండదనిపిస్తోందన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని తెలిపారు.

ప్రతి గ్రామానికి అధికారులు వచ్చి అర్హుల వివరాలు సేకరిస్తారని.. ఎలాంటి పైరవీలు లేకుండా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఇస్తామని తెలిపారు. లబ్ధిదారుల వివరాల నమోదుకు యాప్ ప్రారంభించామని వెల్లడించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు.

# పిఎస్ఎల్వీ సి-59 రాకెట్ ప్రయోగం సక్సెస్...నింగిలో ప్రొబా 3 ఉపగ్రహం



శ్రీహరికోట , డిసెంబర్ 5: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నేడు ప్రయోగించిన పిఎస్ఎల్వీ సి-59 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది.. ముందుగా నిర్దేశించిన కక్ష్యలోకి ప్రొబా 3 ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టింది. ఈరోజు సాయంత్రం 4.04 గంటలకు పిఎస్ఎల్వీ సి-59 రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ కి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాన్నినింగిలోకి పంపారు.. సూర్యునిపై కిరణాలు అధ్యయనం చేసేందుకు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ మన రాకెట్ ద్వారా కక్ష్యలోకి పంపింది. .. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో ప్రయోగం సక్సెస్ కావడంతో శాస్త్రవేత్తలలో ఆనందం వెల్లివిరిసింది.. శాస్త్రవేత్తలు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు.. అలాగే విజయవంతంగా ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టడం పట్ల ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఇస్రో తదుపరి ప్రాజెక్టులపై మాట్లాడుతూ.. సూర్యునిపై ప్రత్యేక పరిశోధనలు చేపట్టడమే ఈ ఉపగ్రహ ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఇక, చంద్రయాన్-4 రాకెట్ ప్రయోగం కోసం సన్నాహాలు జరుగుతున్నాయని.. గగన్‌యాన్ రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు ఈ నెలలో ఇస్రో హెడ్‌క్వార్టర్స్‌లో మొదలవుతాయని ప్రకటించారు.

# విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్..

హైదరాబాద్, డిసెంబర్ 5:విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయనకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీచేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన కొనసాగుతారని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న బుర్రా వెంకటేశంను ప్రభుత్వం టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన వాలంటరీ రిటైర్‌మెంట్‌కు ప్రభుత్వం అనుమతించింది. ఈ నేపథ్యంలో వెంకటేశం స్థానంలో ఎన్.శ్రీధర్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది.

శ్రీధర్ 1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ఆయన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు క్యాడర్లలో సేవలందించారు. మొదట రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా, ఊట్నూరు ఐటీడీఏ పీఓగా, పోర్ట్స్ డైరెక్టర్‌గా కాకినాడలో పని చేశారు. అనంతరం అనంతపురం, కృష్ణ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో కలెక్టర్‌గా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయంలో స్పెషల్ సెక్రెటరీగా మూడేళ్ల మూడు నెలల పాటు పని చేశారు. తెలంగాణ ఏర్పాట తర్వాత నుంచి 2015 జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణలోని సింగరేణి కంపెనీ కాలరీస్ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీధర్ స్థానంలో బలరామ్‌ను సీఎండీగా నియమించిన విషయం తెలిసిందే.

# మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం స్వీకారం ..





ముంబయి, డిసెంబర్ 5: మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ బాధ్యతలను అందుకోవడం ఆయనకు ఇది మూడోసారి.

తొలి విడతలో పూర్తికాలం పాటు ముఖ్యమంత్రిగా పని చేశారు. రెండో విడతలో అయిదు రోజులు మాత్రమే ఈ హోదాలో కొనసాగారు.

ఇప్పుడు మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించారు. మహాయుటి కూటమి నేతలు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఉప ముఖ్య మంత్రులుగా ప్రమాణం చేశారు. ముంబై ఆజాద్ మైదాన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్ (ఉత్తరప్రదేశ్), భజన్ లాల్ శర్మ (రాజస్థాన్), మోహన్ యాదవ్ (మధ్యప్రదేశ్), విష్ణు దేవ్ సాయ్ (ఛత్తీస్‌గఢ్), ప్రమోద్ సావంత్ (గోవా), హిమంత బిశ్వ శర్మ (అస్సాం), మోహన్ చరణ్ మాఝీ (ఒడిశా), భూపేంద్ర పటేల్ (గుజరాత్), చంద్రబాబు నాయుడు (ఏపీ), నితీష్ కుమార్ (బిహార్), పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు.

# బిఆర్ఎస్ నేతలను విడుదల చేయాలి

## -గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్సీ కవిత




హైదరాబాద్, డిసెంబర్ 5: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసానికి వెళ్లిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత హరీశ్ రావుని నేటి ఉదయం అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు పోలీస్ స్టేషన్ కు తరలివచ్చారు..

దీంతో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును విడుదల చేయాలని బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు.

ఇది ఇలా ఉంటే మరో వైపు కౌశిక్‌రెడ్డి, హరీశ్‌రావుకు మద్దతు తెలిపేందుకు కౌశిక్ ఇంటికి వచ్చిన ఎమ్మెల్సీ శంబీపూర్ రాజును అడ్డుకున్నారు పోలీసులు .

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డిని సైతం పోలీసులు అరెస్టు చేసి రాయదుర్గం ఠాణాకు తరలించారు.. ఇక హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గచ్చిబౌలి పీఎస్‌కు చేరుకున్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత ఠాణాకు వచ్చారు. ఆమెను మాత్రమే ఠాణాలోకి అనుమతించారు. స్టేషన్ లో ఉన్నహరీశ్ రావునుఆమె పరామర్శించారు. జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నేతలందర్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు..

# పుష్ప 2 సినిమా థియేటర్ తొక్కిసలాటలో మహిళ మృతి



హైదరాబాద్: హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని ఓ థియేటర్‌లో పుష్పా 2 ప్రీమియర్ షో సందర్భంగా విషాదం చోటుచేసుకున్నది. సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల మధ్య జరిగిన తొక్కిసలాటలో (ఖబీబష్ట్రజూజీ 2 ాబిజీఎజూవటవ) ఓ మహిళ మృతిచెందారు. ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం రాత్రి పుష్పా 2 బెనిఫిట్ షోను చూసేందుకు హీరో అల్లు అర్జున్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌కు వచ్చారు. పుష్పరాజ్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. దీంతో తొక్కిసలాట చోటుచేసుకున్నది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు. దీంతో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి (39) అనే మహిళతో పాటు ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) కింద పడిపోయి జనాల కాళ్ల మధ్య నలిగిపోయారు. వారిద్దరూ తీవ్ర గాయాలతో సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే తల్లీకుమారులను పోలీసులు పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. ఆ తర్వాత ఓ ప్రైవేట్ దవాఖాన తరలించగా, చికిత్స పొందుతూ రేవతి మృతి చెందారు. శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు.

పుష్ప-2 బెనిఫిట్ షోను చూసేందుకు మొత్తం నలుగురు కుటుంబ సభ్యులు వచ్చారు. వారిలో తల్లి, కుమారుడు తొక్కిసలాటలో కిందపడి గాయాలు కాగా, తల్లి మృతి చెందింది. ఆమె కుమారుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో వారి కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ ఘటనకు సంబంధించి వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. వీడియోలో ప్రేక్షకులు థియేటర్ ప్రాంగణాన్ని ముంచెత్తడం కనిపిస్తుంది. ఈ ఘటనలో బాలుడు శ్రీతేజ్ స్పృహ తప్పిపడిపోవడం కనిపిస్తుంది.

# బంజారాహిల్స్ పీఎస్ ఎదుట మాజీ మంత్రి ఎర్రబెల్లి ధర్నా !

హైదరాబాద్, డిసెంబర్ 5:బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ ఎదుట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులపై నిరసన తెలిపారు. బంజారాహిల్స్ పోలీసులు పాడి కౌశిక్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్టేషన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కలిసేందుకు వెళ్లిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు పలువురు నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ ఎదుట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బైఠాయించారు.

అరెస్టుపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని.. కోర్టుకు పంపకుండా సమయాన్ని విచారణ పేరుతో వృథా చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పోలీసులపై మండిపడ్డారు.




# స్ట్రీట్ ఫుడ్ తింటే చిక్కులే !

సురక్షిత పోషకాహార లభ్యత ప్రజారోగ్యానికి పునాది. హానికారక బ్యాక్టీరియా, వైరస్, పరాన్నజీవులు లేదా ప్రమాదకర రసాయనాలు కలిసిన అసురక్షిత ఆహారం తీసుకొనుట ప్రాణాంతకం కావచ్చు. ఇలాంటి అసురక్షిత ఆహారం తినడం వల్ల 200లకు పైగా వ్యాధులు రావచ్చని ఐరాస నివేదికలు హెచ్చరిస్తున్నాయి. కొన్ని హోటల్స్, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ వడ్డించే రుచికరమైన వంటకాలను తీసుకున్న వెంటనే డయేరియా నుంచి మొదలుకొని క్యాన్సర్ వరకు ఏదో ఒక వ్యాధి రావచ్చు. ఇలాంటి విషతుల్య ఆహారం తీసుకున్న పిల్లలు, వృద్ధులు తొందరగా రోగాల బారిన పడడం, తీవ్ర రూపం దాల్చడం, కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సహితం పోవడం జరుగుతుందని గమనించాలి. బయటి ఫుడ్ తింటే శాశ్వతంగా బయటకే వెళ్ల వచ్చని గుర్తుంచుకోవాలి. రెస్టారెంట్ ఫుడ్ తిని "రెస్ట్ ఇన్ పీస్" అనిపించుకోవచ్చుని మరిచి పోరాదు.

### ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన అసురక్షిత ఆహార సమస్య :

ఆహార భద్రత, పోషకాలు, ఆహార సురక్ష లాంటి అంశాలకు విడదీయరాని సంబంధం ఉంటుంది. ఐరాస గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 600 మిలియన్ల(10 మందిలో ఒకరు) మంది బయటి ఆహారం తిని అనారోగ్యాలపాలు కావడంతో పాటు 4.2 లక్షల మంది మరణిస్తున్నట్లు తెలుస్తున్నది. అసురక్షిత ఆహారం తిన్న తర్వాత వైద్య ఖర్చులకు ప్రతి ఏట 110 బిలియన్ డాలర్ల వ్యయం అవుతున్నది. కలుషిత ఆహారం తిన్న ఐదేళ్ల లోపు పిల్లలు 40 శాతం వ్యాధుల బారిన పడడం, 1.25 లక్షల మరణాలు నమోదు కావడం గమనించారు. అసురక్షిత ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధుల వ్యాప్తి జరిగి సాంఘీక ఆర్థిక అభివృద్ధి, ప్రజారోగ్య వ్యవస్థలు దెబ్బతినడంతో దేశ ఆర్థిక స్థితి, టూరిజమ్, వాణిజ్యం ప్రభావితం అవుతున్నాయి.

### అసురక్షిత ఆహారంతో 250 రకాల రోగాలు:

హోటల్స్, రెస్టారెంట్లలో అసురక్షిత, కలుషిత, ప్యాకెట్ ఫుడ్, నిలువ ఉంచిన, కుళ్లి పోయిన ఆహారం, ప్రమాదకర రసాయనాలు కలిపిన ఆహారం తినడం వల్ల కడుపు నొప్పి, తిమ్మిర్లు, తలనొప్పి, శరీర నొప్పులు, కీళ్ల నొప్పులు, వాంతులు, విరోచనాలు, జ్వరం, మలంలో రక్తం లేదా నిర్జలీకరణం జరుగవచ్చు. ఫుడ్ పాయిజనింగ్‌కు 250 కంటే ఎక్కువ బ్యాక్టీరియా, వైరస్, పరాన్నజీవులు కారణం కావచ్చు.

### ఇంటి వంటే అమృతాహారం:

సురక్షిత ఆహార లభ్యత ఉత్పత్తిదారు, ప్రభుత్వం, వినియోగదారులపై మాత్రమే ఆధారపడి ఉంటుంది. ప్రతి ఒక్కరు తినే ముందు ఆలోచించి ముద్దను మింగాలి. ఇంట్లో వండిన అమ్మ/ఆలి వంటలే అమృతాహారమని భావించాలి. బయటి ఆహారం తినడాన్ని నిషేధించాలి లేదా పూర్తిగా తగ్గించాలి. వీధి ఆహారానికి ఆమెడ దూరం జరగాలి. హోటల్స్, రెస్టరెంట్ల ఆహారం తీసుకోవడాన్ని కూడా తగ్గించాలి. కలుషిత ఆహారం తిన్న వెంటనే వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.

బయటి ఆహారం తిని బయటకే శవమై వెళ్లిపోవద్దు. రెస్టరెంట్ ఆహారాన్ని లొట్టలేసుకుంటూ తిని ప్రాణాల మీదకు తెచ్చు కోవద్దు. అమ్మ చేతి వంట అమృతంతో సమానం. ఇంట్లో పచ్చడి మెతుకులు తిన్నా ఆరోగ్యమే. బయట ఖరీదైన మాంసాహారం తిన్నా అనుమానమే.

వ్యక్తిగత శుభ్రత, పారిశుద్ధ్యం మన ఆరోగ్యానికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.

పానీ పూరీ, హోటర్ పూరి, బజారు మిరపకాయ బజ్జీ, స్ట్రీట్ ఫుడ్‌గా మాంసాహారం, రోడ్డు పక్కన టిఫిన్స్ తినడం లాంటి అలవాట్లను మానుకోవాలి.

బయటి రుచులకు లొంగి మన ఆరోగ్యాన్ని మనమే చేతులారా పాడు చేసుకోవద్దు. రెస్టారెంట్ ఫుడ్ తరుచుగా తింటే "రెస్ట్ ఇన్ పీస్" కావచ్చు.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# మెరుగైన వైద్య సేవలను అందించాలి

**–హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.**

హన్మకొండ, డిసెంబర్ 5:(నేటినిజం ప్రతినిధి)ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముప్పై పడకల ఆసుపత్రిలో ఔట్ పేషంట్ విభాగాన్ని పరిశీలించారు. ప్రతి రోజు వైద్య సేవల కోసం ఎంతమంది వస్తున్నారు, ఆసుపత్రి కి సంబంధించిన వాహనాలు ఎన్ని ఉన్నాయి, ఎలా పనిచేస్తున్నాయి, వాటి పరిస్థితి ఏంటి, ఆసుపత్రి లో తాగునీటి పరిస్థితి, ఎక్కడి నుండి వస్తుందనే వివరాలతో పాటు ప్రసూతి సేవల విభాగాలను పరిశీలించిన కలెక్టర్, ఆస్పత్రికి సంబంధించిన విషయాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.



ఆపరేషన్ థియేటర్, మందుల విభాగాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి లో సాధారణ ప్రసవాలు అయ్యేట్టు చూడాలన్నారు. ఆస్పత్రికి వచ్చిన వృద్ధరాలని ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, డిఆర్డీఓ పి.డి. శ్రీనివాస్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ నరేష్, వైద్య సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూక దాడి, స్నాచింగ్.. ఈ కొత్త నేరాలు శిక్షించదగ్గ నేరాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:మూక దాడి, స్నాచింగ్.. ఈ కొత్త నేరాలు శిక్షించదగ్గ నేరాలని భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లో సెక్షన్ 103(2), సెక్షన్ 304లలో పేర్కొన్నారు. ఈ నేరాలను శిక్షార్హమైనవిగా సూచించడం ఇదే మొట్టమొదటి సారి. అయిదు మంది గుంపు, లేదా అంతకన్నా ఎక్కువ మంది తో కూడిన గుంపు జాతి, కులం లేదా సముదాయం, స్త్రీ పురుష బేధం, జన్మ స్థలం, భాష, వ్యక్తిగత విశ్వాసం లేదా ఇదే కోవకు చెందిన మరే ఇతర అంశాన్ని కారణంగా తీసుకొని కలిసికట్టుగా దాడికి తెగబడి ఆ క్రమంలో హత్య చేస్తే, ఆ గుంపులోని ప్రతి ఒక్కరికి మరణశిక్షగానీ లేదా యావజ్జీవ కారాగార శిక్షగానీ విధించడానికి, అంతేకాకుండా జరిమానాను సైతం విధించడానికి బీఎన్ఎస్‌లోని సెక్షన్ 103(2)లో వెసులుబాటు కల్పించారు.

బీఎన్ఎస్‌లో సెక్షన్ 304 దొంగతనం అంటే స్నాచింగ్ కూడానని చెబుతోంది. చోరీ చేయడానికి అపరాధి ఉన్నపళంగానీ, శీఘ్రంగాగానీ, బలవంతంగాగానీ ఏ వ్యక్తి వద్ద నుంచైనా ఏదైనా చరాస్తిని లాక్కొన్నా, లేక గుంజుకొన్నా, లేక ఆ చరాస్తిని లాగేసుకొని ఆ చోటులో నుంచి పరారవడం చేస్తే అప్పుడు ఈ చర్యను దొంగతనంగా ఈ నిబంధన గుర్తిస్తుంది. స్నాచింగ్‌కు పాల్పడిన ఎవరికైనా జైలు శిక్షను విధించవచ్చు; ఈ జైలు శిక్షను మూడేళ్ళ దాకా పొడిగించేందుకు కూడా వీలు ఉంటుంది. దీంతోపాటు స్నాచింగుకు పాల్పడ్డ వ్యక్తిని జరిమానా చెల్లించాలని కూడా ఆదేశించవచ్చని ఈ సెక్షన్ చెబుతోంది.

ఈ విషయాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

# మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉంది

**–కలెక్టర్ మహాలక్ష్మి పథకం మహిళల పాలిట వరం మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్**
**– రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల మదిని చూర గోన్న పథకం– కలెక్టర్**
**–జిల్లాలో మహాలక్ష్మి. పథకం వల్ల బాలికల విద్యా ప్రమాణాలు మెరుగుపడ్డాయి– కలెక్టర్**
**–ఆర్టీసీ బస్సులలో దివ్యాంగుల రిజర్వ్ సీట్లపై ఆర్టీసీ డిఎం తో చర్చించిన కలెక్టర్.**

మెదక్, డిసెంబర్ 5: ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా మెదక్ కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ మహాలక్ష్మి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్టీసీ డిఎం సురేఖ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ టిఎస్ఆర్టిసి ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలురాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే ధ్యేయంగా ఆర్టీసీ మహాలక్ష్మి పథకం మహిళల మదిని చూరగొన్న పథకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మెదక్ పట్టణంలో.ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల వేడుకలను డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఐదో రోజులో భాగంగా టిఎస్ఆర్టిసి ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం అమలుపై కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్టీసీ డిఎం సురేఖ, వార్డ్ కౌన్సిలర్, సంబంధిత ఆర్టీసీ యూనియన్ సంఘాలు, తదితరులు పాల్గొన్నారు. మహాలక్ష్మి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ పల్లె వెలుగు ఎక్స్ ప్రెస్ బస్సులలో, మహిళలు ఆధార్ కార్డు ద్వారా జీరో టికెట్ కొనుగోలు చేసి 01 కోటి 60 లక్షలు మంది ఉచిత ప్రయాణం చేసి 53 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వానికి సంవత్సర కాలంలో 3, వేల 856 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది అన్నారు. ఆర్టీసీకి భారం అయినప్పటికీ మహిళలను గమ్యస్థానాలు చేర్చడంలో ఆర్టీసీ సిబ్బంది సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆర్టీసీ పల్లె వెలుగులు, ఎక్స్‌ప్రెస్ లలోనే ఉచిత ప్రయాణం కాకుండా టికెట్ కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత ఉన్నవారు , ఉద్యోగులు, డీలక్స్ బస్సులలో ప్రయాణించి ఆర్టీసీ సంస్థ మనుగడకు చేదోడినివ్వాలని చెప్పారు. ఫుట్ బోర్డు ప్రయాణం అత్యంత ప్రమాదకరమని ప్రయాణికులు దీని బాధ్యతగా తీసుకొని గమనించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయాణికులను ఫుట్ బోర్డులో ప్రయాణం చేయకుండా ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ బాధ్యతగా మెలిగి ప్రయాణికులతో మమేకమై పటిష్ట చర్యలు చేపట్టాలని వివరించారు.

దివ్యాంగులకు రిజర్వ్ చేసిన సీట్లను వారికే కేటాయించే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఆదేశించిన విధంగా మహిళా శక్తి ద్వారా రుణాలు మంజూరు చేసి వారితో ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేయించి అదే బస్సులను ఆర్టీసీకి అద్దె ప్రాతిపదికన తీసుకునే విధంగా చర్యలు చేపట్టి ఇది జిల్లాలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడతామన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం మహిళల పాలిట వరమని ఎంతోమంది మహిళలు, చిరు వ్యాపారాలతో జీవనోపాధి కొనసాగిస్తున్నారని, బాలికలు విద్యాభ్యాసం నిమిత్తం నిత్యం బస్సులలో ప్రయాణించి లబ్ధి పొందుతున్నారన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల అమలు క్షేత్ర స్థాయిలో సత్ఫలితాలను ఇస్తున్నాయని ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని చెప్పారు. ఆర్టీసీ డిఎం సురేఖ మాట్లాడుతూ జిల్లాలో టీఎస్ ఆర్టీసీ సేవలు మహాలక్ష్మి పథకం అమలు తీరు వివరిస్తూ ఆర్టీసీ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడు లేని విధంగా గ్రౌండ్ హెల్త్ పాలసీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించి వారి ఆరోగ్య పరిస్థితిని చక్కదిద్దెల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఉద్యోగ విధి నిర్వహణలో ఆర్టీసీ ఉద్యోగులు నిర్వహణలో ఎంత కష్టమైనాప్పటికీ క్రమశిక్షణకు మారుపేరుగా పనిచేస్తున్నారని కొనియాడారు. త్వరలో మెదక్ జిల్లాకు పర్యావరణ రహిత ఎలక్ట్రిక్ బస్సులు రాబోతున్నాయని శుభ పరిణామంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి యూనియన్ సభ్యులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కువైట్ విదేశాంగ మంత్రితో ప్రధాని భేటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీతో కువైట్ విదేశాంగ మంత్రి శ్రీ అబ్దుల్లా అలీ అల్ – యాహ్యా ఈ రోజు సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా కువైట్ యువరాజు శ్రీ షేఖ్ సబాహ్ ఖలీద్ అల్–హమద్ అల్–సబాహ్‌తో సెప్టెంబరులో న్యూయార్క్‌లో తాను భేటీ అయిన సంగతిని ప్రధాని గుర్తుకు తెచ్చుకొన్నారు. ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతి జోరందుకొంటున్నందుకు ప్రధాని హర్షం వ్యక్తం చేశారు.

వ్యాపారం, పెట్టుబడి, ఇంధనం, టెక్నాలజీ, సంస్కృతి, రెండు దేశాల ప్రజల మధ్య దృఢ సంబంధాల్లో సహకారాన్ని మరింతగా పెంచుకొనేందుకు తీసుకోదగిన చర్యలపై ప్రధాని, కువైట్ విదేశాంగ మంత్రి చర్చించారు. కువైట్‌లో నివసిస్తున్న పది లక్షల మంది భారతీయుల సంరక్షణ విషయంలో కువైట్ నాయకత్వం శ్రద్ధ వహిస్తున్నందుకు ప్రధానమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

జీసీసీకి ప్రస్తుతం కువైట్ అధ్యక్ష బాధ్యతలను నిర్వహిస్తున్న నేపథ్యంలో భారతదేశానికి, గల్ఫ్ సహకార సమాఖ్యకు మధ్య ఇప్పుడున్న సన్నిహిత సహకారం మరింత పటిష్టం కాగలదన్న విశ్వాసాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. పశ్చిమ ఆసియాలో నెలకొన్న స్థితిపై ఇరువురు నేతలు పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నారు. ఆ ప్రాంతంలో శాంతి, భద్రత, స్థిరత్వం సాధ్యమైనంత త్వరగా తిరిగి నెలకొనాలని కోరుకున్నారు.

సాధ్యమైనంత త్వరలో కువైట్ కు రావాలంటూ కువైట్ నాయకత్వం అందించిన ఆహ్వానాన్ని ప్రధానమంత్రి అంగీకరించారు.

## రాంకోకి అసైన్డ్ భూములు కేటాయించిన జగన్.. అధికారులకు హైకోర్టు నోటీసులు

అమరావతి, డిసెంబర్ 5: నిరుపేదలకు చెందాల్సిన అసైన్డ్ భూములు జగన్ ప్రభుత్వం అక్రమంగా కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేసిందంటూ నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలానికి చెందిన వంకదార చిన చెన్నప్ప హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై నేడు హైకోర్టులో వాదనలు జరిగాయి.. పిటిషనర్ తరుపున న్యాయవాది శ్రవణ్ కుమార్ తన వాదలను వినిపించారు..

ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలన్న నేపంతో వందల కోట్ల విలువైన అసైన్డ్ భూమిని రాంకో సిమెంట్ పేరిట అధికారులు బదలాయించారని వాదించారు. రాంకో సిమెంట్ పేరిట బదలాయించిన భూమి ఇప్పటికీ ప్రభుత్వ రికార్డుల్లో ప్రభుత్వ భూమి గానే నమోదయిందని వివరించారు. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల లో ఉన్న మొత్తం 1926 ఏకరాల భూమిని పేదప్రజలకు అసైన్మెంట్ చేసి మరుక్షణమే రాంకో సిమెంట్ పేరిట రెవెన్యూ , రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు బదాలాయించేశారని కోర్టు దృష్టికి తెచ్చారు. తన వాదనను సమర్థిస్తూ 900 పేజీల ఆధారాలు హైకోర్టు సమర్పించారు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్.




# ఎఐ రంగంలో అధునాతన ఆవిష్కరణలు ..

## గూగుల్‌తో ఒప్పందం చేసుకున్న ప్రభుత్వం




అమరావతి, డిసెంబర్ 5: ఎఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం జరిగింది. రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టిజి శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఎపి రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ మధ్య అమరావతిలోని సచివాలయంలో నేడు అవగాహన ఒప్పందం కుదిరింది. ఒప్పందపత్రాలపై ఇరువర్గాల ప్రతినిథులు సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం ప్రకారం అంతర్జాతీయంగా ఎఐ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలలు, కళాశాలల్లో గూగుల్ సంస్థ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. దీంతోపాటు స్టార్టప్ లు, సాంప్రదాయ పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలకు అవసరమైన ఎఐ ఆధారిత సేవల కోసం శిక్షణ కార్యక్రమాలను చేపడుతుంది. ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ సుస్థిరత వంటి కీలకమైన అంశాల్లో ఎఐఎంఎల్ సొల్యూషన్స్ ను ఏకీకృతం చేయడానికి గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సహకరిస్తుంది.

ఎఐ ఆధారిత వ్యవస్థలో ఆర్థిక వృద్ధి చెందడానికి అవసరమైన శిక్షణ, వనరులను యువతకు అందించడం ద్వారా నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం, డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి గూగుల్ సంస్థ సహకారాన్ని అందిస్తుంది. దీంతోపాటు ఎఐ రంగంలో అధునాతన ఆవిష్కరణలు, స్టార్టప్ ఎకో సిస్టమ్ ఏర్పాటుకు గూగుల్ సంస్థ సహకారాన్ని అందిస్తుంది. ఎంఓయు సందర్భంగా అమరావతి సెక్రటేరియట్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఈడిబి సిఇఓ సాయికాంత్ వర్మ, ఆర్టీజిఎస్ సీఈఓ దినేష్ కుమార్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఎపి ప్రభుత్వ ఇన్వెస్టిమెంట్స్ విభాగం ఉన్నతాధికారి యువరాజ్ పాల్గొన్నారు.

# స్వచ్ఛత వైపు సాంకేతిక అడుగులు.. పట్టాభిరామ్




అమరావతి, డిసెంబర్ 5:స్వచ్ఛత వైపు సాంకేతిక అడుగులు వేస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో డ్రోన్ సర్వేలన్స్ అవసరమని, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో గురువారం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో స్వచ్ఛ విజయవాడ కోసం సాంకేతిక నిపుణులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్ మాట్లాడుతూ స్వచ్ఛతకు సాంకేతికత ఎంతో అవసరమని అందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ ని వాడుతూ పారిశుధ్య నిర్వహణను మెరుగు పరిచే దిశలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పని చేయాలన్నారు.

స్వచ్ఛంద కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యర్థ నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డ్రోన్ల నిర్వహణను సమన్వయం పరుస్తూ డ్రోన్ సర్వేలెన్సు ద్వారా ప్రస్తుతం ఉన్న సమస్యలను ఎలా తీర్చవచ్చు, ఎలా తీర్చగలం లాంటి అంశాలపై చర్చించారు.

నగర పాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న వ్యర్థ నిర్వహణలో ఉన్న పలు సమస్యలను వివరించారు. దోమలు పెరగకుండా ఉండేందుకు, బ్లాక్ స్పాట్స్ ను గుర్తించేందుకు, కుక్కలు, ఆవుల వివరాలు సేకరించేందుకు, ఇతర అంశాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ సర్వే లైన్స్ పని చెయ్యాలన్నారు.

ఈసమావేశంలో స్వచ్ఛంద్ర కార్పొరేషన్ యం సి 1 భాగ్యలక్ష్మి, యం సి 2 దశరథ్ రామి రెడ్డి, చీఫ్ ఇంజనీర్ శ్రీరామచంద్ర, విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెండెంట్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్ పిసత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంచార్జ్ వెహికల్స్ ఎస్ పాదం, బయాలజిస్ట్ సూర్య కుమార్, డ్రోన్ టీం సభ్యులు, నియో స్కై నిపుణులు శరత్చంద్ర, హను, పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్.. మంత్రి నాదెండ్ల

అమరావతి, డిసెంబర్ 5: పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో మంత్రి ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నాదెండ్ల కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా రేషన్ బియ్యం విషయంలో అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దని అధికారులను సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై నేర తీవ్రతను బట్టి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. 6(ఏ) కేసులు, సీజ్ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు. అలాగే జిల్లాల్లో ధాన్యం సేకరణ, సమస్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇక ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.



# కొత్త నేర విచారణ చట్టాలు పటిష్టం చేస్తాయి: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:పెనుమార్పులతో తీసుకువచ్చిన మూడు కొత్త నేర చట్టాలు.. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్.. విజయవంతం కావడాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు చండీగఢ్‌లో జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభికులను ఉద్దేశించి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ... చండీదేవి మాతతో చండీగఢ్ గుర్తింపు జతపడి ఉందన్నారు. శక్తులలో ఒక రూపమే చండీదేవి, సత్యానికి, న్యాయానికి ప్రతీక చండీదేవి అని ఆయన అన్నారు. ఇవే అంశాలను ఆధారంగా చేసుకొని భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహితలను సమగ్రంగా రూపొందించారన్నారు. దేశ ప్రజలు... భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు పూర్తి కావడాన్ని స్మరించుకొంటున్న, 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) సంకల్పంతో ముందుకు సాగిపోతున్న ఈ తరుణంలో భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రేరణను పొందిన భారతీయ న్యాయ సంహిత అమల్లోకి రావడం ఒక గొప్ప సందర్భం అని ప్రధాని అన్నారు. దేశ పౌరుల కోసం మన రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదర్శాలను సాకారం చేసే దిశలో ఇది ఒక గట్టి ప్రయత్నమని కూడా ఆయన అన్నారు. ఈ కొత్త చట్టాలను అమలుచేస్తున్న తీరుతెన్నులపై ఒక ప్రత్యక్ష ప్రదర్శనను ఏర్పాటుచేయగా ఆ ప్రదర్శనలో కొంత భాగాన్ని తాను కాసేపటి కిందటే చూశానని శ్రీ నరేంద్ర మోదీ చెప్పారు. చట్టాలు అమలవుతున్న తీరును వివరించే ఈ ప్రత్యక్ష ప్రదర్శనను చూడాల్సిందిగా ప్రజలను ప్రధానమంత్రి కోరారు. కొత్తగా తెచ్చిన మూడు నేర విచారణ చట్టాలు విజయవంతంగా అమలవుతున్న సందర్భంగా దేశ పౌరులందరికీ ఆయన తన స్నేహపూర్వక అభినందనలు తెలిపారు. చండీగఢ్ పాలన యంత్రాంగంలో ప్రతి ఒక్కరినీ కూడా ఆయన అభినందించారు.

దేశ నూతన న్యాయ సంహిత తుది రూపం మాదిరిగానే దాని రూపకల్పన ప్రక్రియ కూడా అంతే సమగ్రంగా ఉందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఎంతో మంది గొప్ప రాజ్యాంగ నిపుణులు, చట్ట నిపుణులు దీర్ఘాలోచనలు చేసి ఈ ప్రక్రియలో పాలుపంచుకొన్నారని ఆయన అన్నారు. దీనిపై సూచనలను, సలహాలను ఇవ్వాల్సిందిగా హోం మంత్రిత్వ శాఖ 2020 జనవరిలో కోరిందని శ్రీ నరేంద్ర మోదీ ప్రస్తావించారు. సర్వోన్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన చాలా మందితోపాటు, దేశంలో ఉన్నత న్యాయస్థానాలకు చెందిన పలువురు చీఫ్ జస్టిస్‌లు కూడా వారి వారి సూచనలను ఇచ్చారని ఆయన అన్నారు. సుప్రీం కోర్టు, 16 హైకోర్టులు, జ్యుడీషియల్ అకాడమీలు, లా ఇనిస్టిట్యూషన్లు, పౌర సమాజ సంస్థలు, అనేక మంది మేధావులు.. చర్చలలోనూ, వాదోపవాదాలలోనూ మునిగితేలి, ఏళ్ళ తరబడి వారు గడించిన అనుభవాన్ని రంగరించి మరీ కొత్త సంహితల విషయంలో ఆలోచనలను, సలహాలను అందించారన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో మన దేశ అవసరాలపైన కూడా సంప్రదింపులు జరిగాయని ఆయన వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గడచిన ఏడు దశాబ్దాల్లో న్యాయ వ్యవస్థ ఎదుర్కొన్న సవాళ్ళపై తీవ్రస్థాయి మేధోమథనం జరిగిందని, దాంతో పాటే ప్రతి ఒక్క చట్టం ఆచరణకు వచ్చేసరికి ఎలా ఉండాలనే అంశాన్ని కూడా పరిశీలించారని శ్రీ నరేంద్ర మోదీ వివరించారు. న్యాయ సంహిత భవిష్యత్తు అనే కోణంపైన కూడా పరిశీలన చోటుచేసుకొందని ఆయన అన్నారు. ఈ తీవ్ర స్థాయి ప్రయత్నాలన్నీ కలసికట్టుగా న్యాయసంహిత ప్రస్తుత రూపాన్ని మనకు అందించాయని ఆయన అన్నారు. కొత్త న్యాయ సంహిత రూపకల్పనలో ఏకోన్ముఖ ప్రయత్నాలు చేసిన సుప్రీం కోర్టు, హైకోర్టులకు, ముఖ్యంగా పంజాబ్, హరియాణా హైకోర్టుకు, గౌరవనీయ న్యాయమూర్తులకు శ్రీ నరేంద్ర మోదీ తన కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. న్యాయవాదుల సంఘం ముందుకు వచ్చి దీని బాధ్యతను తీసుకొన్నందుకు కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రతిఒక్కరి సహకారంతో రూపురేఖలు దిద్దుకొన్న భారతదేశ న్యాయసంహిత మన దేశ న్యాయ ప్రస్థానంలో కీలక మైలురాయిగా నిలుస్తుందన్న విశ్వాసాన్ని శ్రీ నరేంద్ర మోదీ వ్యక్తం చేశారు.

స్వాతంత్ర్యానికి పూర్వ కాలంలో బ్రిటిషువారు అణచివేతకు, పీడనకు ఒక సాధనంగా నేర విచారణ చట్టాలను రూపొందించారని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ)ని... 1857లో జరిగిన ప్రథమ ప్రధాన స్వాతంత్ర్య పోరాటానికి పర్యవసానంగా 1860 లో తెచ్చారని ఆయన అన్నారు. కొన్నేళ్ళు గడిచాక భారతీయ సాక్ష్య చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఆ తరువాత సీఆర్‌పీసీ తొలిసారి ఉనికిలోకి వచ్చిందని వివరించారు. భారతీయులను శిక్షించి, వారిని దాస్యం ముగ్గులోకి దించాలన్నదే ఈ చట్టాల పరమావధి అని శ్రీ నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు అయినప్పటికీ మన చట్టాలు అదే శిక్షాస్మృతి, అదే దండన మనస్తత్వం చుట్టూరా తిరుగుతూ వచ్చాయని ఆయన అభిప్రాయపడ్డారు. అప్పుడప్పుడూ చట్టాల్లో మార్పులను చేస్తూ వచ్చినప్పటికీ వాటి స్వభావం ఒకే రకంగా మిగిలిపోయిందని ఆయన అన్నారు. ఈ బానిస మనస్తత్వం భారతదేశ పురోగతిని చాలా వరకు ప్రభావితం చేసిందని ఆయన ప్రధానంగా చెప్పారు.

దేశ ప్రజలు ఈ వలసవాద మనస్తత్వం నుంచి ఇప్పుడు బయటకు రావాలని ప్రధానమంత్రి ఉద్బోధించారు. దేశ ప్రజలు వారి శక్తిని జాతి నిర్మాణానికి ఉపయోగించాలని ఆయన అన్నారు. దేశం కోసం ఆలోచించాల్సిన అవసరాన్ని ఇది తప్పనిసరి చేసిందని ఆయన అన్నారు. ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ ఉపన్యాసంలో దేశాన్ని బానిస మనస్తత్వం నుంచి బయటపడేయాలన్న సంకల్పాన్ని తాను తీసుకొన్నట్లు ఆయన గుర్తుకు తెచ్చారు. కొత్త న్యాయ సంహితలు అమల్లోకి రావడంతో దేశం ఈ దిశలో మరో ముందడుగును వేసిందని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 'ప్రజల యొక్క, ప్రజల చేత, ప్రజల కోసం' అనే భావన ప్రజాస్వామ్యానికి మూలమని, ఈ భావనను న్యాయ సంహిత బలపరుస్తోందని ఆయన అన్నారు.

సమానత్వం, సద్భావం, సామాజిక న్యాయం.. ఈ ఆలోచనలు న్యాయ సంహితలో ఇమిడి ఉన్నాయని శ్రీ నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరూ సమానమే... అయినప్పటికీ ఆచరణను బట్టి చూస్తే వాస్తవం వేరుగా ఉందన్నారు. పేదలు న్యాయస్థానంలోకి అడుగుపెట్టాలన్నా లేదా కనీసం పోలీసు స్టేషన్‌కి వెళ్లాలన్నా చట్టాల విషయంలో భయపడుతున్నారని ఆయన అన్నారు. సమాజంలోని ఈ మానసిక దృక్పథాన్ని మార్చడానికి నూతన న్యాయ సంహిత కృషి చేస్తుందని ప్రధానమంత్రి అన్నారు. దేశంలో చట్టం సమానత్వానికి హామీని ఇస్తుందని ప్రతి పేద వ్యక్తి నమ్ముతారని ఆయన అన్నారు. ఇది మన రాజ్యాంగం భరోసాను కల్పిస్తున్న వాస్తవిక సామాజిక న్యాయానికి అద్దం పడుతుందన్నారు.

ప్రతి బాధిత వ్యక్తి పట్ల– భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహితలు– సానుకూల దృక్పథాన్ని కలిగి ఉన్నాయని ప్రధానమంత్రి చెప్పారు. వీటి వివరాలను దేశంలో పౌరులందరూ తప్పక తెలుసుకోవాలని ఆయన ప్రధానంగా చెప్పారు. చండీగఢ్ లో ఈ రోజు ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమాన్ని చూడండి అంటూ సభికులను శ్రీ నరేంద్ర మోదీ కోరారు. ఈ తరహా కార్యక్రమాన్ని ప్రతి రాష్ట్రంలోనూ పోలీసు విభాగం ప్రసారం చేయడంతోపాటు ప్రచారంలోకి తేవాలని ఆయన మరీ మరీ చెప్పారు. ఫిర్యాదు ఇచ్చిన 90 రోజుల లోపల ఒక కేసు పురోగతి విషయమై సమాచారాన్ని బాధిత వ్యక్తికి ఇవ్వాలని, ఈ సమాచారాన్ని సంక్షిప్త సేవ సందేశం (ఎస్ఎమ్ఎస్) వంటి డిజిటల్ మాధ్యమ ప్రధాన సేవల ద్వారా నేరుగా ఆ వ్యక్తికే చేరేటట్లు చూడాలనే తరహా నిబంధనలు ఈ చట్టాల్లో పొందుపరిచినట్లు తెలిపారు. పోలీసుల విధులకు అడ్డుపడే వ్యక్తిపై చర్య తీసుకోవడానికి ఒక వ్యవస్థను రూపొందించారు. అలాగే, పని చేసే ప్రదేశంలో, ఇంట్లో, సమాజంలో మహిళల సురక్ష సహా వారి హక్కులకు, వారి భద్రత కు పూచీపడడానికి ఒక ప్రత్యేక అధ్యాయాన్ని జతచేశారని ఆయన అన్నారు. చట్టం బాధిత వ్యక్తి వెన్నంటి నిలచేటట్లు న్యాయ సంహితలు బాధ్యత తీసుకొంటాయని శ్రీ నరేంద్ర మోదీ చెప్పారు. మహిళలపై అత్యాచారం వంటి క్రూర నేరాలకు ఒడిగడితే ప్రథమ విచారణను చేపట్టిన నాటి నుంచి 60 రోజుల లోపల అభియోగాలను నమోదు చేస్తారని, విచారణను పూర్తి చేసిన 45 రోజుల లోపల కోర్టు ఉత్తర్వును తప్పనిసరిగా వెలువరించాలని కూడా నిబంధనలు ఉన్నాయన్నారు. దీంతోపాటు ఏ కేసులో అయినా రెండుసార్లకు మించి వాయిదాలను వేయడం జరగదని కూడా ఆయన తెలిపారు.

"పౌరుడికే ప్రాధాన్యం అన్నది న్యాయ సంహిత ప్రాథమిక మంత్రం" అని స్పష్టం చేసిన శ్రీ మోదీ ఈ చట్టాలు పౌరహక్కుల సంరక్షకులుగా 'సులభతర న్యాయానికి' ప్రాతిపదికగా నిలుస్తూ వచ్చాయన్నారు. గతంలో ఎఫ్ఐఆర్ నమోదవడం చాలా కష్టంగా ఉండేదనీ.. ఇప్పుడు జీరో ఎఫ్ఐఆర్ ను చట్టబద్ధం చేశామనీ, ఎక్కడి నుంచైనా కేసు నమోదు చేయవచ్చనీ శ్రీ మోదీ పేర్కొన్నారు. బాధితులకు ఎఫ్ఐఆర్ కాపీని పొందే హక్కు కల్పించామని, ఇకపై బాధితులు అంగీకరించినప్పుడు మాత్రమే నిందితులపై కేసుల ఉపసంహరణ జరుగుతుందని కూడా ప్రధానమంత్రి చెప్పారు. పోలీసులు తమకు తాముగా ఏ వ్యక్తినీ నిర్బంధించలేరని, న్యాయసంహిత ప్రకారం.. అతడి/ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం తప్పనిసరి అని ఆయన అన్నారు. మానవత, సునిశితత్వం కొత్త న్యాయసంహితలో రెండు ముఖ్యమైన అంశాలని స్పష్టం చేసిన శ్రీ మోదీ.. ఇకపై శిక్ష లేకుండా నిందితుడిని చాలా కాలంపాటు జైలులో ఉంచలేరనీ, ఇకపై మూడేళ్ల కన్నా తక్కువ శిక్ష పడే నేరం విషయంలో అరెస్టును కూడా ఉన్నతాధికారుల అనుమతితో మాత్రమే చేయవచ్చనీ శ్రీ మోదీ అన్నారు. చిన్నచిన్న నేరాలకు తప్పనిసరి బెయిల్ నిబంధన కూడా కల్పించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా, సాధారణ నేరాల్లో శిక్షల స్థానంలో సామాజిక సేవ నిబంధనను కూడా చేర్చారని ప్రధానమంత్రి చెప్పారు. సామాజిక ప్రయోజనం దృష్ట్యా సానుకూల దిశలో ముందుకు సాగడానికి నిందితులకు ఇది అవకాశం కల్పిస్తుందన్నారు. తొలిసారి నేరాలకు పాల్పడ్డ వారి విషయంలో న్యాయసంహిత సున్నితత్వంతో వ్యవహరిస్తుందనీ, న్యాయ సంహిత అమలు అనంతరం.. పాత చట్టాల కారణంగా జైలుపాలైన అలాంటి వేలాది మంది ఖైదీలు విడుదలయ్యారని శ్రీ మోదీ ప్రముఖంగా ప్రస్తావించారు. కొత్త న్యాయ సంహితలు పౌర హక్కుల సాధికారతను మరింత బలోపేతం చేస్తాయని ఆయన చెప్పారు.

సకాలంలో న్యాయం చేయడమే న్యాయానికి మొదటి ప్రమాణమని స్పష్టంచేసిన ప్రధానమంత్రి.. న్యాయసంహితను ప్రవేశపెట్టడం ద్వారా సత్వర న్యాయం దిశగా దేశం పెద్ద ముందడుగు వేసిందన్నారు. కేసులో ప్రతీ దశనూ పూర్తిచేయడానికి కాల పరిమితిని నిర్దేశించడం ద్వారా, అభియోగ పత్రాలు దాఖలు చేసి త్వరగా తీర్పులు ఇవ్వడానికి న్యాయసంహితలో ప్రాధాన్యం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కొత్తగా అమలు చేసిన న్యాయ సంహిత పరిణతి సాధించడానికి సమయం అవసరమన్న శ్రీ మోదీ.. ఇంత తక్కువ సమయంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫలితాలు అత్యంత సంతృప్తికరంగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. చండీగఢ్ నుంచి కొన్ని ఘటనలను ఆయన ఉదహరించారు. వాహనం దొంగతనం కేసును అక్కడ 2 నెలల 11 రోజుల్లోనే పరిష్కరించారు. ఓ ప్రాంతంలో అలజడిని వ్యాప్తిచేస్తున్న ఓ కేసులో నిందితుడికి 20 రోజుల్లో విచారణ పూర్తిచేసి కోర్టు శిక్ష విధించింది. ఢిల్లీ, బీహార్ లలో సత్వర న్యాయానికి సంబంధించి ఉదాహరణలను కూడా ఆయన ప్రస్తావించారు. ఈ సత్వర తీర్పులు భారతీయ న్యాయ సంహిత శక్తి, ప్రభావాలకు నిదర్శనమన్నారు. జనసామాన్యం ప్రయోజనాలకు, వాళ్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం ఉంటే మార్పులు, ఫలితాలు తప్పక వస్తాయనడానికి ఈ మార్పులు నిదర్శనమని శ్రీ మోదీ స్పష్టంచేశారు. ఈ తీర్పులపై దేశంలో వీలైనంత ఎక్కువగా చర్చ జరగాలని ఆయన కోరారు. తద్వారా న్యాయం విషయంలో తన శక్తి ఎలా పెరిగిందో ప్రతి భారతీయుడికీ తెలుస్తుందన్నారు. పాత, జాప్యంతో కూడిన న్యాయ వ్యవస్థ ఇప్పుడు లేదన్న విషయమై నేరస్తులను కూడా ఇది అప్రమత్తం చేస్తుందన్నారు.

"కాలానుగుణంగా ఉన్నప్పుడు మాత్రమే నిబంధనలు, చట్టాలు అమలవుతాయి" అని శ్రీ మోదీ అన్నారు. నేడు నేరాలు, నేరస్తుల పద్ధతులు మారాయని, ఆధునికమైన కొత్త చట్టాలను తీసుకురావాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. డిజిటల్ ఆధారాన్ని ముఖ్యమైన సాక్ష్యంగా ఉంచవచ్చనీ, దర్యాప్తు సమయంలో సాక్ష్యాలు తారుమారు కాకుండా చూడడం కోసం మొత్తం ప్రక్రియకు సంబంధించి వీడియోగ్రఫీని తప్పనిసరి చేశారని శ్రీ మోదీ పేర్కొన్నారు. ఇ-సాక్ష్య, న్యాయ శ్రుతి, న్యాయ సేతు, ఇ-సమన్ పోర్టల్ వంటి ఉపయుక్తమైన సాధనాల అభివృద్ధి ద్వారా కొత్త చట్టాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఇకపై కోర్టులు నేరుగా ఫోన్ ద్వారా, పోలీసులు ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా నేరుగా సమన్లు అందించవచ్చని ఆయన చెప్పారు. సాక్షుల వాంగ్మూలాలను ఆడియో-వీడియో రికార్డింగ్ కూడా చేయవచ్చన్నారు. డిజిటల్ సాక్ష్యాలు కూడా ఇప్పుడు కోర్టుల్లో చెల్లుబాటు అవుతాయన్న శ్రీ మోదీ.. అవి న్యాయానికి ప్రాతిపదిక అవుతాయని, నేరస్తుడు దొరికే వరకూ అనవసరంగా సమయం వృథా అవకుండా ఇది నిరోధిస్తుందని అన్నారు. దేశ భద్రతకూ ఈ మార్పులు అంతే అవసరమనీ.. డిజిటల్ సాక్ష్యాల ఏకీకరణ, సాంకేతికత ఉగ్రవాదంపై పోరాటం లో కూడా మనకు దోహదపడుతాయని ఆయన అన్నారు. కొత్త చట్టాల ప్రకారం ఉగ్రవాదులు లేదా ఉగ్రవాద సంస్థలు చట్టంలోని సంక్లిష్టతలను వాడుకోలేవన్నారు.

కొత్త న్యాయ సంహితలు ప్రతి శాఖలో ఉత్పాదకతను పెంచుతాయని, దేశ పురోగతిని వేగవంతం చేస్తాయని శ్రీ మోదీ స్పష్టంచేశారు. న్యాయపరమైన అవరోధాల కారణంగా పెరిగిన అవినీతిని అరికట్టడంలో ఇది సహాయపడుతుందన్నారు. సుదీర్ఘమైన, జాప్యంతో కూడిన న్యాయ ప్రక్రియ ఆందోళనల వల్ల గతంలో విదేశీ పెట్టుబడిదారులు భారత్ తో పెట్టుబడులు పెట్టడానికి ఇష్టపడలేదన్నారు. ఈ ఆందోళన తొలగిపోతే పెట్టుబడులు పెరుగుతాయని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని ఆయన అన్నారు.

దేశ చట్టాలు పౌరుల కోసమేనని పేర్కొన్న ప్రధానమంత్రి.. అందువల్ల చట్టపరమైన ప్రక్రియలు కూడా ప్రజల సౌలభ్యం కోసమే ఉండాలన్నారు. భారత శిక్షా స్మృతిలోని లోపాలు, నేరస్తులకు బదులు నిజాయితీ పరులకు చట్టంపట్ల భయం వంటి అంశాలను ప్రస్తావిస్తూ.. కొత్త న్యాయ సంహితలు ఇలాంటి ఇబ్బందులను తొలగించాయని శ్రీ మోదీ అన్నారు. బ్రిటీష్ పాలన నాటి 1500కు పైగా పాత చట్టాలను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.

మన దేశంలో పౌర సాధికారతకు చట్టం ఒక మాధ్యమంగా మారేలా మన దృక్పథాన్ని విస్తృతపరచుకోవాల్సిన అవసరం ఉందని శ్రీ మోదీ కోరారు. చర్చలు, సంప్రదింపులు లోపించిన చట్టాలు అనేకం ఉండేవన్నారు. అధికరణ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ లను ఉటంకిస్తూ దీనిపై చాలా చర్చలు జరిగాయని శ్రీ మోదీ చెప్పారు. ప్రస్తుతం వక్ఫ్ బోర్డుకు సంబంధించిన చట్టంపై కూడా చర్చ జరుగుతోందన్నారు. పౌరుల గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి రూపొందించిన చట్టాలకు అంతే ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రధాని స్పష్టంచేశారు. దివ్యాంగుల హక్కుల చట్టం, 2016 అమలును ఆయన ఉదహరించారు. ఇది దివ్యాంగులకు సాధికారత కల్పించడమే కాకుండా, సమాజాన్ని మరింత సమ్మిళితంగా, సునిశితంగా మార్చే అంశమన్నారు. నారీ శక్తి వందన్ చట్టం ఇటువంటి పెద్ద మార్పునకు పునాది కాబోతోందన్నారు. అదేవిధంగా ట్రాన్స్ జెండర్ల సంబంధిత చట్టాలు, మధ్యవర్తిత్వ చట్టం, జీఎస్టీ చట్టం వంటివి చేశామనీ, వీటిపై సానుకూల చర్చలు అవసరమయ్యాయనీ ఆయన అన్నారు.

"ఏ దేశానికైనా దాని పౌరులే బలం, దేశంలోని చట్టమే ఆ పౌరుల బలం" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఇది చట్టాన్ని పాటించేలా ప్రజలను ప్రోత్సహిస్తుందనీ, చట్టం పట్ల పౌరులకు ఉన్న ఈ విధేయత దేశానికి పెద్ద ఆస్తి అవుతుందనీ శ్రీ మోదీ అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి శాఖ, ప్రతి సంస్థ, ప్రతి అధికారి, ప్రతి పోలీసు న్యాయ సంహిత కొత్త నిబంధనలను తెలుసుకోవాలని, వాటి స్ఫూర్తిని అర్థం చేసుకోవాలని శ్రీ మోదీ కోరారు. న్యాయ సంహితను సమర్థవంతంగా అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాలు క్రియాశీలకంగా పనిచేయాలని ఆయన కోరారు. తద్వారా వాటి ప్రభావం క్షేత్రస్థాయిలో కనిపిస్తుందన్నారు. ఈ కొత్త హక్కులపై పౌరులు వీలైనంతగా అవగాహనతో ఉండాలని ఆయన కోరారు. ఇందుకోసం కలసికట్టుగా పనిచేయాల్సిన అవసరముందన్నారు. న్యాయ సంహితను ఎంత సమర్థవంతంగా అమలు చేస్తే దేశానికి మరింత మెరుగైన, ఉజ్వల భవిష్యత్తును అందించగలుగుతామని ప్రధానమంత్రి అన్నారు. ఇది మన పిల్లల జీవితాన్ని నిర్ణయిస్తుందని, సేవాపరంగా సంతృప్తినిస్తుందని అన్నారు. అందరూ ఈ దిశలో కలసి పనిచేసారని, జాతి నిర్మాణంలో మెరుగైన పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తూ శ్రీ మోదీ తన ప్రసంగాన్ని ముగించారు.

పంజాబ్ గవర్నర్, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంత పాలకుడు శ్రీ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా, రాజ్యసభ సభ్యుడు శ్రీ సత్నామ్ సింగ్ సంధు తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం– పరివర్తనాత్మకమైన మూడు కొత్త నేర చట్టాల అమలులో విజయాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ నేడు చండీగఢ్ లో జాతికి అంకితం చేశారు.

స్వాతంత్ర్యానంతరమూ కొనసాగుతున్న వలస పాలన నాటి చట్టాలను తొలగించడంతోపాటు.. న్యాయ వ్యవస్థ దృష్టిని శిక్ష నుంచి న్యాయం వైపు మళ్లించేలా పరివర్తన తేవాలన్న ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా ఈ మూడు చట్టాల రూపకల్పన జరిగింది. దీని దృష్ట్యా ఈ కార్యక్రమ ఇతివృత్తం "సురక్షిత సమాజం, అభివృద్ధి చెందిన భారత దేశం – శిక్ష నుంచి న్యాయం వరకు."

జూలై 1న దేశవ్యాప్తంగా అమలు చేసిన కొత్త నేర చట్టాలు భారత న్యాయ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా, సమకాలీన సమాజ అవసరాలకు అనుగుణంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ కీలక సంస్కరణలు భారత నేర న్యాయ వ్యవస్థలో చరిత్రాత్మక మార్పుగా నిలుస్తాయి. సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాల వంటి ఆధునిక సవాళ్లను ఎదుర్కోవడానికి కొత్త యంత్రాంగాలను అందించడంతోపాటు వివిధ నేరాల బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాయి.

# రోశయ్య సమర్థత వల్లే తెలంగాణ మిగులు బడ్జెట్

## –కొనియాడిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 5(ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యపై సిఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. రోశయ్య సమర్థత వల్లే తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఏర్పడిందని సిఎం కొనియాడారు. బుధవారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహించిన రోశయ్య మూడో వర్ధంతి కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రోశయ్య నిబద్ధత, సమర్థత వల్లే తెలంగాణకు రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్ లభించిందని చెప్పారు. రోశయ్య తన ఛాంబర్‌కు పిలిపించుకుని తనకు విలువైన సూచనలు చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రతిపక్షం తప్పక ప్రశ్నించాలని.. పాలకపక్షం పరిష్కరించాలని చెప్పారని.. ప్రజలకు మేలు కలిగేలా పాలకపక్షాన్ని నిలదీయాలని చెప్పారని సీఎం రేవంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు కూడా పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఏ సామర్థ్య అభివృద్ధి కోసం అంతరిక్ష వస్తువుల గుర్తింపు, విశ్లేషణ యంత్రాంగం (నేత్ర)కు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:అంతరిక్ష సుస్థిరత కోసం అంతరిక్ష పరిస్థితులపై అవగాహన (ఎస్ఎస్ఏ)కు పెరుగుతున్న ప్రాధాన్యం దృష్ట్యా.. అంతరిక్షయాన భద్రత, వ్యర్థాలను తగ్గించడం, కిక్కిరిసి ఉన్న అంతరిక్ష వాతావరణం నిర్వహణలో సవాళ్లను ఎదుర్కోవడం కోసం చేపట్టిన అన్ని చర్యలపై ప్రధానంగా దృష్టి సారించడానికి ఇస్రో సురక్షిత, సుస్థిర అంతరిక్ష కార్యకలాపాల నిర్వహణ వ్యవస్థ (ఐఎస్4ఓఎం)ను నెలకొల్పారు.

ఎస్ఎస్ఏ సామర్థ్య అభివృద్ధి కోసం అంతరిక్ష వస్తువుల గుర్తింపు, విశ్లేషణ యంత్రాంగం (నేత్ర)ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

అంతర్జాతీయంగా ఆమోదం పొందిన – ఐక్యరాజ్యసమితి అంతరిక్ష శాంతియుత వినియోగ కమిటీ (యూఎన్–కోపస్), అంతరిక్ష వ్యర్థాల్లో వివిధ సంస్థల మధ్య సమన్వయ కమిటీ (ఐఏడీసీ) సిఫార్సు చేసిన అంతరిక్ష వ్యర్థాల తక్కువ స్థాయిలో పరిమితం చేయడానికి సంబంధించిన మార్గదర్శకాలకు ఇస్రో సాధ్యమైనంత వరకు కట్టుబడి ఉంది.

అన్ని భారతీయ వాహక నౌకలకు ప్రమాద నివారణ విశ్లేషణ (సీవోఎల్ఏ)ను నిర్వహించి గమన సమయంలో ఢీకొనే ముప్పును నివారిస్తారు. ప్రస్తుత ఇస్రో ఉపగ్రహాలకు సమీపంగా వెళ్లే ముప్పును నిరంతరం అంచనా వేయడంతోపాటు ఢీకొనకుండా నివారించే ప్రక్రియలను (సీఏఎం) అవసరానికి తగినట్టుగా నిర్వహిస్తారు. ఒకవేళ దగ్గరగా వస్తున్న వస్తువు మరో క్రియాశీల ఉపగ్రహమైతే దాని యజమాని/నిర్వాహకులతో సమన్వయపరుస్తారు. తద్వారా వాటిలో ఒక ఉపగ్రహం మాత్రమే సీఏఎం నిర్వహిస్తుంది. కక్ష్య విచ్ఛిన్న సంఘటనలను చిత్రించడం, అంతరిక్ష వస్తువులు తిరిగి వాతావరణంలో ప్రవేశించడాన్ని పరిశీలించడం వంటి అంశాలతోపాటు పెరుగుతున్న అంతరిక్ష ట్రాఫిక్ వల్ల ఎదురయ్యే సవాళ్లకు అనుగుణంగా.. సామీప్యతను అంచనా వేయడం కోసం నిర్వహణ పద్ధతులను మెరుగుపరిచేలా నిరంతర ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

ఐఏడీసీ, ఐఏఏ (అంతర్జాతీయ అంతరిక్ష యాన సంస్థ), ఐఎస్‌వో (అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ), ఐఏఎఫ్ (అంతర్జాతీయ వ్యోమగాముల సమాఖ్య), ఐక్యరాజ్య సమితి దీర్ఘకాలిక సుస్థిరతా బృందం వంటి అంతర్జాతీయ సంస్థల్లో క్రియాశీల సభ్యత్వం గల సంస్థగా.. అంతరిక్ష సుస్థిర వినియోగం కోసం సంబంధిత మార్గదర్శకాలు, సిఫార్సులను రూపొందించడంలో ఇస్రో ప్రధాన పాత్ర పోషించింది.

అంతరిక్ష వ్యర్థాలను తక్కువ స్థాయికి పరిమితం చేయాల్సిన ఆవశ్యకత, ఎస్ఎస్ఏ సామర్థ్యాభివృద్ధిలో భారత అంతరిక్ష విధానానికి అత్యంత ప్రాధాన్యం ఉంది.

ఇటీవల ప్రారంభించిన వ్యర్థ రహిత అంతరిక్ష కార్యక్రమానికి (డీఎఫ్ఎస్ఎం) కూడా ఇస్రో నేతృత్వం వహిస్తుంది. 2030 నాటికి భారతీయ ప్రభుత్వ, ప్రభుత్వేతర అంతరిక్ష భాగస్వాములందరూ వ్యర్థాలు లేకుండా అంతరిక్ష కార్యక్రమాలను చేపట్టేలా చూడడం దీని లక్ష్యం. అంతరిక్ష సుస్థిరత కోసం అంతర్జాతీయ ప్రయత్నాలకు అనుగుణంగా ఈ కార్యక్రమం ఉంటుంది. అంతరిక్ష కార్యకలాపాల్లో రక్షణ, భద్రత, సుస్థిరతకు ప్రాధాన్యమిచ్చే దేశంగా భారత్ ను నిలుపుతుంది.

కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ (స్వతంత్ర హోదా), భౌగోళిక శాస్త్రాల సహాయ (స్వతంత్ర హోదా), పీఎంవో సహాయ, అణుశక్తి, అంతరిక్ష శాఖ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ లోకసభలో ఓ లిఖితపూర్వక సమాచారంలో ఈ సమాచారాన్ని అందించారు.

# అప్పుల లెక్కలు కాదు.. హామీల లెక్కలు చెప్పండి

## –వడ్డీల ముచ్చట్లు కాదు.. వాగ్దానాల ముచ్చట్లు చెప్పు

## –ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

హైదరాబాద్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: అప్పుల లెక్కలు కాదు.. హామీల లెక్కలు చెప్పు.. వడ్డీల ముచ్చట్లు కాదు.. వాగ్దానాల ముచ్చట్లు చెప్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. అప్పులపై కారుకూతలు కాదు.. దమ్ముంటే నీ అసమర్థ పాలనపై శ్వేతపత్రం విడుదల చేయ్ అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణలో ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి లక్ష కోట్ల అప్పులు కొత్తగా చేశారు. రాష్ట్రం అధోగతి పాలైంది.. ప్రజలు తిప్పలపాలయ్యారు. రేవంత్ బ్రదర్సేమో కోట్లకు పడగలెత్తారు. రేవంత్ పాలన అంటే గుర్తుకొచ్చేది లక్ష కోట్ల అప్పులు, దారుణ ఘాతుకాలు, తప్పులు. ఈ ఏడాదిలో ఏం సాధించావు అంటే సమాధానం లేదు. ఆర్భాటం ,హడావుడి చేస్తున్నారు. ముఖ్యమంత్రి తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు మళ్లీ అప్పులు అంటూ తప్పుడు కూతలు కూస్తున్నాడు.

అప్పుల మీద కాదు.. నీ తప్పుల మీద చర్చ జరగాలి. ఇవాళ సూటిగా అడుగుతున్నాం దమ్ముంటే సమాధానం చెప్పు. సీఎం పదవి చేపట్టిన తర్వాత ఆ పదవి స్థాయి దిగజార్చావు. నీ ప్రభుత్వంలో మీ బ్రదర్స్ బాగుపడ్డారు. వారికి లాభం జరిగింది. రాష్ట్రానికి వెయ్యి కోట్ల పెట్టుబడులు ఇచ్చే స్థాయికి అనుముల బ్రదర్స్ ఎదిగారని ప్రజలు అనుకుంటున్నారు. వచ్చే ఏడాది ఫోర్బ్స్ జాబితాలో రిచెస్ట్ బ్రదర్స్ ఎవరంటే అనుముల బ్రదర్స్ అని వస్తదమో.. అదానీని కూడా దాటేస్తారేమో అని ప్రజలు అనుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. నీ ఏలుబడిలో రాష్ట్రానికి రాబడి తెచ్చే తెలివి లేదు. సంపద పెంచే సోయి లేదు. పాజిటివ్ పని చేసిన ముఖం లేదు. తెల్లారి లేస్తే కాకి కూతలు.. కేసీఆర్ మీద తిట్లు.. దేవుళ్ల మీద ఒట్లు.. ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచావు. రాష్ట్ర ప్రతిష్ట పెంచాల్సింది పోయి.. దివ్యంగా ఉన్న రాష్ట్రం దివాళా తీసిందని ఆరోపణలు చేసిన దివాళాకోరు సీఎంవి నీవు. కొత్త పరిశ్రమలు కాదు.. ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నాయి. ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు తీరని అన్యాయం చేస్తున్నారు. ఇవాళ కొత్త స్లోగన్ పెట్టుకున్నాడు.. తెలంగాణ రైజింగ్ అని అంటున్నడు. అనుముల బ్రదర్స్ రైజింగ్ అని పెట్టుకోవాలి. తెలంగాణ మాత్రం ఫాలింగ్ అని చెప్పాలి. పన్నెండు పాలన మొత్తం అసత్యాలు, అటెన్షన్ డైవర్షన్ స్కీంలు తప్ప ఏం పీకారు. అబద్ధాల కోరుగా తయారై మీడియా మేనేజ్‌మెంట్ చేస్తున్నావ్. ఆరు గ్యారెంటీల మీద చర్చ జరగొద్దని.. అప్పులు అంటూ కారుకూతలు కూస్తున్నావంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

# తెలంగాణలో గూగుల్ భారీగా పెట్టుబడులు

## -రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ మధ్య కుదిరిన ఒప్పందం

హైదరాబాద్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణలో గూగుల్ భారీగా పెట్టుబడుల పెట్టేందుకు సిద్ధమైంది. ఈక్రమంలోనే బుధవారం రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ మధ్య ఒప్పందం కుదిరింది. సైబర్ సెక్యూరిటీకి హైదరాబాద్‌ను ప్రపంచ రాజధానిగా స్థాపించడానికి గూగుల్ సన్నద్ధమైంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనుంది గూగుల్.తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన గూగుల్ ప్రతినిధులు..

ఈ సెంటర్ ఏర్పాటుపై చర్చలు జరిపారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, ఆగస్టు 2024లో గూగుల్ హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లిన సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు జరిపారు. గూగుల్ మేనేజ్‌మెంట్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేలా రేవంత్ సర్కార్ ఒప్పించింది. దీంతో ఆసియా పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత హైదరాబాద్‌లోనే గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు కానుంది.

# తనపై నమోదు అయిన ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేయండి

## - హైకోర్టును ఆశ్రయించిన మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదు అయిన ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేయాలంటూ కోర్టులో పిటిషన్ వేశారు. నిన్న సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు హరీశ్ రావుపై కేసు నమోదు చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హరీశ్ రావు.. తనతోపాటు, తన కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ చేయించారని.. తనపై అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బందులకు గురిచేశారని ఫిర్యాదులో చక్రధర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కేసుపై హరీశ్ రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కుట్ర కేసును కొట్టివేయాలని పిటిషన్ లో హరీశ్ రావు కోరారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తనపై కేసు నమోదు చేశారని ఆయన ఆరోపించారు. తమ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కేసులు నమోదు చేశారని పిటిషన్ లో హరీశ్‌రావు కోర్టుకు తెలిపారు.

# విద్యార్థుల చావులు..పిల్లలకు పురుగుల అన్నం పెట్టడం ఒక విజయమా..

## – కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా

హైదరాబాద్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: కాంగ్రెస్ పార్టీ దృష్టిలో పిల్లలకు పురుగుల అన్నం పెట్టడం ఒక విజయమని, విద్యార్థుల చావులు కాంగ్రెసోళ్లకు ఉత్సవమా? కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. యువతకు ఉద్యోగాలివ్వకపోవడం విజయమా.. వారికి సంకెళ్లేయడం ఉత్సవమా.. అని ప్రశ్నించారు. రైతులను మోసం చేయడం విజయమా వారికి ఉరితాళ్లేయడం ఉత్సవమా.. అని బండి నిలదీశారు. ఆడబిడ్డలకు ఆగం చేయడం విజయమా.. వారి కన్నీళ్లతో ఉత్సవం చేయడం గెలుపా అని అడిగారు. ఇళ్లు ఇస్తామని మోసం చేయడం విజయమా.. ఉన్న ఇళ్లు కూల్చడం ఉత్సవమా.. అని చురకలంటించారు. రుణమాఫీ చేస్తామని మాట తప్పడం విజయమా అప్పులకు నోటీసులివ్వడం ఉత్సవమా... అని మండిపడ్డారు. ఏడాది అరాచక పాలనే కాంగ్రెస్ విజయమా.. ప్రజల చావులు, గోసలే ఉత్సవమా.. అని ధ్వజమెత్తారు. ఇవి విజయోత్సవాలు కాదు వికృత ఉత్సవాలు అని బండి ఘాటు విమర్శలు గుప్పించారు.


ఆహ్వానము

"బండికల్లు వెంకటేశ్వర్లు ఫౌండేషన్"

విశాఖ సంస్కృతి మాసపత్రిక సౌజన్యంతో

నిర్వహించిన 8వ జాతీయ స్థాయి కథల పోటీ
విజేతలకు బహుమతి ప్రదాన సభ

వేదిక :
కొరటాల సమావేశ మందిరం (CPM ఆఫీసు)
2/7 బ్రాడీపేట, గుంటూరు
తేది : ది.08-12-2024, ఆదివారం
ఉదయం 10:30 నుండి 11:00 సంగీత విభావరి, తదుపరి

సభా కార్యక్రమము

సభాధ్యక్షులు : శ్రీ చందు సాంబశివరావు, ప్రముఖ విద్యావేత్త, నాసాసైంటిస్ట్ (రి)
విశిష్ట అతిథి : శ్రీ దేగల ప్రభాకర్ గారు అధ్యక్షులు - APIDC
ఆత్మీయ అతిథులు : శ్రీ ఉగ్గిరాల సీతారామయ్య, ప్రముఖ తెలుగుదేశం నాయకులు
శ్రీ శిరేల సన్యాసిరావు, ఎడిటర్ : విశాఖ సంస్కృతి మాసపత్రిక
కథల విశ్లేషకులు : శ్రీ శిరంశెట్టి కాంతారావు, సీనియర్ కథా రచయిత, పాల్వంచ
ఆహ్వానించు వారు : శ్రీ బండికల్లు జమదగ్ని, GIC - A గ్రేడ్ సర్వేయర్
శ్రీ బండికల్లు శ్యామ్‌ప్రసాద్, KBSS గుంటూరు జిల్లా అధ్యక్షులు
వందన సమర్పణ : శ్రీమతి ఉగ్గిరాల రేణుక, టీచర్

కథల పోటీ విజేతలు

1. శ్రీమతి రోహిణి వంజారి, కోకాపేట, హైదరాబాదు
2. శ్రీమతి గంగవరపు సునీత, చిలకలూరిపేట
3. శ్రీమతి ముద్దిరాల విజయ శ్రీముఖి, వీరపనేని గూడెం, కృష్ణా జిల్లా
4. శ్రీ పారుపల్లి అజయ్ కుమార్, పువ్వాడనగర్, ఖమ్మం
5. శ్రీ మొలకలపల్లి కోటేశ్వరరావు, పమిడిపాడు, బాపట్ల జిల్లా
6. శ్రీ ఆకెళ్ళ సూర్యనారాయణ మూర్తి, రామాంతపూర్, హైదరాబాదు

జీవనసాఫల్య పురస్కార గ్రహీత
శ్రీ చందు సాంబశివరావు
మాజీ నాసా శాస్త్రవేత్త, రాజకీయ విశ్లేషకులు

స్ఫూర్తి పురస్కార గ్రహీతలు

1. శ్రీమతి తాటికోల పద్మావతి, సీనియర్ కథారచయిత్రి, గుంటూరు
2. శ్రీమతి కోడే యామిని దేవి, ప్రముఖ కవయిత్రి, మర్లపాలెం, గన్నవరం మండలం
3. శ్రీ అచ్చుల సుబ్బారావు, సాహితీరంగ ప్రముఖులు, సంతగుడిపాడు
4. శ్రీ రాసంశెట్టి నరసింహారావు, సంచాలకులు, ఏ.పి.సార్వత్రిక విద్యాపీఠం
5. శ్రీ మిరియాల ప్రసాదరావు, కళలు, సేవారంగ ప్రముఖులు
6. శ్రీ డా॥ రవి, యం.యస్. ఆర్థోపెడీషియన్, విజయవాడ
7. శ్రీమతి దాసరి లక్ష్మీ దుర్గ, 16వ డివిజన్ కార్పొరేటర్
8. శ్రీమతి ఆయిశెట్టి కనకదుర్గా శ్రీనివాస్, 56వ డివిజన్ కార్పొరేటర్
9. శ్రీ నిశ్శంకరరావు రవికుమార్, గోల్డ్‌మెడలిస్ట్ - 2024 వరల్డ్ బాడీ బిల్డింగ్
10. శ్రీ డా॥ జస్టిస్ వజ్రగిరి, ప్రముఖ చిత్రకారులు, వినుకొండ

# భారీగా గంజాయి స్వాధీనం.. 17మంది అరెస్ట్.. ఎస్పీ సుబ్బరాయుడు



తిరుపతి, డిసెంబర్ 5: జిల్లాలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న 17మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్పీ సుబ్బరాయుడు గురువారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలోని శ్రీకాళహస్తి వన్ టౌన్, టూటౌన్, రూరల్, బీఎన్ కండ్రిగ సీఐలు మూడు బృందాలుగా విడిపోయి పలుచోట్ల తనిఖీలు చేపట్టారు. శ్రీకాళహస్తి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ సమీపంలోని బృందమ్మ కాలనీ పక్కన ఉన్న ఖాళీ ప్లాట్స్ వద్ద, శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ పనసకోన మండపం వద్ద, తొట్టెంబేడు పోలీస్ స్టేషన్ పరిధి పెద్ద కనపర్తి గ్రామం వద్ద ఉన్న స్వర్ణముఖి బ్రిడ్జి క్రింద దాడులు చేశారు. ఈ తనిఖీల్లో నిషేధిత గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే 17 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి సుమారు 32 కేజీలల గంజాయి, 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

**తిరుపతి మీదుగా తరలింపు..**

అరకు, పాడేరు నుంచి తిరుపతి జిల్లా మీదుగా తమిళనాడు, కర్ణాటక, కేరళకు రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు నిఘా పెట్టారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గంజాయి టాస్క్ ఫోర్సు బృందాలు జిల్లా వ్యాప్తంగా రైల్వే స్టేషన్, బస్టాండ్‌లలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో బుధవారం ఒకే రోజు 17 మంది పట్టుబడ్డారు. ఇందులో శ్రీకాళహస్తికి చెందిన వారు 14 మంది, వెంకటగిరికి చెందిన వారు ఇద్దరు, పాడేరు జిల్లాకు చెందిన ఒకరు ఉన్నారు. వీరంతా బయట ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకువచ్చి స్థానికంగా విక్రయిస్తున్నారు. ఈ క్రమంలోనే పోలీసులకు పట్టుబడ్డారు.

**గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం..**

ఇప్పటికే గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపామని, అలాగే అమ్మేవారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పాత నేరస్తులపై కూడా నిఘా ఉంచామని, గంజాయి కేసులు ఉన్నవారిపై పీడీ యాక్ట నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి రవాణాను ఎట్టి పరిస్థితులలో కూడా ఉపేక్షించేది లేదన్నారు.

గంజాయి కట్టడికి ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలు చురుకుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. గంజాయి రహిత జిల్లాగా తిరుపతి జిల్లాను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. మాదక ద్రవ్యాలు, గంజాయి విక్రయాలు, తరలింపుపై సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

గంజాయి విక్రేతలను అరెస్ట్ చేయడానికి కృషి చేసిన శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి, శ్రీకాళహస్తి 1 టౌన్ సీఐ గోపి, టూ టౌన్ సీఐ వెంకటేష్, శ్రీకాళహస్తి రూరల్ సీఐ యం.రవినాయక్, బీఎన్ కండ్రిగ సీఐ తిమ్మయ్య, ఎస్ఐ సుధాకర్ రెడ్డి, సిబ్బంది హేమాద్రి, శంకరయ్య, ప్రసాద్, బాలకృష్ణ, గంగాధరం, భరత్, హరీష్, నాగభూషణం, బాబు, నరేష్, ప్రవీణ్‌ను ఎస్పీ అభినందించారు.

# జాతీయ స్వయంచాలిత వేలిముద్రల గుర్తింపు వ్యవస్థ (ఎన్ఏఎఫ్ఐఎస్)

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:జాతీయ నేర నమోదు సంస్థ (ఎన్సీఆర్బీ) జాతీయ స్వయంచాలిత వేలిముద్రల గుర్తింపు వ్యవస్థ (ఎన్ఏఎఫ్ఐఎస్) ప్రాజెక్టును అమలు చేసింది. అన్ని జిల్లాలు, పోలిస్ కమిషనరేట్లు, రాష్ట్ర వేలిముద్రల సంస్థ, కేంద్ర వేలిముద్రల సంస్థ, కేంద్ర చట్ట అమలు సంస్థలకు పరికరాలను అందించడం ద్వారా వేలిముద్రలకు సంబంధించి జాతీయ స్థాయి భాండాగారాన్ని ఏర్పాటు చేసింది.

అన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ ను ఎన్ఏఎఫ్ఐఎస్ తో అనుసంధానం చేశారు.

దీని అమలు ద్వారా అక్టోబరు 31 నాటికి 1.06 కోట్ల మంది నేరస్తుల వేలిముద్రల రికార్డులతో శోధనకు అనువైన జాతీయ స్థాయి బాండాగారం ఏర్పాటైంది. ఇవి అన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లోని అధీకృత వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. నేరం జరిగిన ప్రాంతాల్లో లభించిన వేలిముద్రలను జాతీయ నేరస్తుల వేలిముద్రల డేటాబేస్ తో పోల్చిచూడడం ద్వారా సమర్థవంతమైన, వేగవంతమైన దర్యాప్తునకు దోహదం చేస్తూ.. దేశవ్యాప్తంగా సంక్లిష్టమైన కేసులను పరిష్కరించడంలో ఎన్ఏఎఫ్ఐఎస్ కీలక పాత్ర పోషించింది.

హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ రాజ్యసభలో ఓ ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# కంది కృష్ణారెడ్డి సేవలు అజరామరం

## – కృష్ణారెడ్డి సంతాప సభలో నేతలు



కరీంనగర్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కంది కృష్ణారెడ్డి సేవలు అజరామరం అని కృష్ణారెడ్డి సంతాప సభలో నేతలు కొనియాడారు.తెలంగాణ యునైటెడ్ మోటార్ వైండింగ్ వర్కర్ వెల్ఫేర్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి సంతాప సభ తెలంగాణ యునైటెడ్ మోటార్ వైండింగ్ వర్కర్ వెల్ఫేర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సబకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కరీం నగర్ జిల్లా ఇంచార్జి పురమళ్ళ శ్రీనివాస్ హాజరై కృష్ణారెడ్డి చిత్రపటానికి పులమాలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణారెడ్డి చిన్నప్పుడు ఉన్నత చదువులు చదువుకున్న ఉద్యోగం రాక మోటార్ వైండింగ్ పని నేర్చుకొని పని చేస్తూ అహర్నిశలు కష్టపడుతూ కరెంటు షాక్ తో చనిపోయిన కుటుంబాలను ఆదుకొని గొప్ప ద్దత్రు మూర్తి అని కొనియాడారు.అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కుమార్ మాట్లాడుతూ విధి వెక్కిరించినప్పుడు అనుకోని సంఘటన జరిగినప్పుడు ఆ కుటుంబానికి తను పోషించే బాధ్యత భార్య అయితది అట్లాంటి కుటుంబాలను చూసి ఒక అసోసియేషన్ ఉండాలని ఆలోచన వచ్చి 2006లో కొంతమందితో ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసి అంచలంచలేక మీటింగ్లు పెట్టుకుంటూ మండలాలవైసీగా జిల్లాల వైసీగా రాష్ట్రాలలో చురుకుగా అందరికీ అందరిని ఏకతాటి పైకి తెచ్చిఅన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆ క్రమంలో తను ఆరోగ్యాన్ని లెక్క చేయక అసోసియేషన్ కోసమే కష్టపడుతూ ఉన్న సమయంలో అనుకోకుండా హార్ట్ స్టాక్ తో హఠాన్మరనం చెందటం బాదాకరమన్నారు. ఆయన భౌతికంగా నేడు మనమద్యలో లేకపోయిన ఇంత మందిని ఏకతాటిగా తెచ్చినందుకు మనమందరం గర్వపడాలన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగు షార్ట్ ఫిలిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి రోషన్ రజాక్ మడుపు శ్రీనివాస్ చైతన్య కళాభారతి అధ్యక్షులు తిప్పర్తి ప్రభు, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అధ్యక్షులు కుమార్, విశ్వకర్మ ముఖ్య లీడర్ కొత్తపెల్లి సత్యనారాయణ సభ్యులు గంభీరావుపేట శీను అదిలాబాద్ జిల్లా వేణుగోపాల్ గారు కరీంనగర్ జిల్లా వైన్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్ కోశాధికారి ఎండి కాద్రి పాల్గొని కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఎలక్ట్రికాల్ వర్క్ వృత్తి రిత్య అసువులు బాసిన వారి కుటుంబాలకు ఆర్దిక సాయయాన్ని అందించారు.

# అమలుకు నోచుకోని కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు

## -సమయానికి పింఛన్ అందక ఇబ్బంది పడుతున్న ప్రజలు

## - బీసి సంక్షేమసంఘం రాష్ట్ర మహిళా ప్రదాన కార్యదర్శి ఎన్.నిర్మల ముదిరాజ్



హైదరాబాద్ డిసెంబర్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ) కాంగ్రెస్ ప్ర భుత్వం అమలు చేస్తామన్న హామిలలో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం తప్ప మిగత హామీలను విస్మరించిందని బీసి సంక్షేమసంఘం రాష్ట్ర మహిళా ప్రదాన కార్యదర్శి నందిమల్ల నిర్మల ముదిరాజ్ విమర్శించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంలోని ఫ్రీ బస్సు పేరుకే .. మహిళల పట్ల ఆర్టీ సీ ఉద్యోగులు చిన్నచూపు చూస్తున్నారు.. అలాగే పెంచిన పింఛన్ రూ.4 వేలు ఇవ్వడం లేదు .. పాత పింఛన్ కూడా సక్రమంగా అందించడం లేదని వాపోయారు. తులం బంగారం ఏది? అని ఆమె ప్రశ్నించారు. కల్యాణ లక్ష్మి పథకం కింద రూ. లక్ష చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తమని చెప్పి ఓట్లు వేయించుకున్నారని, అధికారంలోకి రాంగనే మాట తప్పితి రి.. ఇదెక్కడి న్యాయం. తులం బంగారం అయినా ఇవ్వండి.. లేదంటే రూ. 90 వేల నగదైనా ఇవ్వండని నిర్మల డిమాండ్ చేసారు.మహిలలకు '0' వడ్డీ రుణాలు, విద్యార్థులకు స్కుటి ఇస్తామన్న ప్రభుత్వం ఇంతవరకు ఏ ఒక్కటీ అమలుకావడం లేదన్నారు. అలాగే విద్యార్తులకు ఫీజు రియంబర్స్ మెంట్,హాస్టల్ మెస్ చార్జులు అందాకా అనీక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. వెంటనే ఫీజు బకాఎలు చేల్లిన్చలి డిమాండ్ చేసారు.


ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం
ఆధ్వర్యంలో

సోమేపల్లి సాహితీ సౌరభం



15 డిసెంబర్ 2024, ఆదివారం
కాటన్ అసోసియేషన్ హాల్, లక్ష్మీపురం, గుంటూరు.

రమ్యభారతి

ఉదయం 9.30 గంటలకు
సోమేపల్లి వెంకటసుబ్బయ్య స్మారక సంచిక ఆవిష్కరణ
అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ జాతీయ అధ్యక్షులు, అరసం
ముఖ్య అతిథి, ఆవిష్కర్త డా. పాపినేని శివశంకర్ కేంద్ర సాహిత్య అకాడెమి అవార్డు గ్రహీత
ఆత్మీయ అతిథులు ఐ. రమేష్ బాబు వైద్యులు
షేక్ ఇస్మాయిల్ డిప్యూటీ కలెక్టర్ (రి.)
మానుకొండ ఉపేంద్ర రావు అడ్వకేట్
తోటకూర వేంకటనారాయణ రచయిత

ఉదయం 11 గంటలకు
సోమేపల్లి సాహిత్య సదస్సు
అధ్యక్షులు వెలువోలు నాగరాజ్యలక్ష్మి కవి, రచయిత్రి
వచన కవిత్వం డా. సుంకర గోపాల్ కవి, విమర్శకులు
నానీలు కె.జె.రమేష్ కవి, రచయిత

ఉదయం 12.15 గంటలకు
నానా రచన 'నా.. నానీలు' ఆవిష్కరణ
అధ్యక్షులు షేక్ కాసింబి కవి, రచయిత్రి
ఆవిష్కర్త డా. సి. భవానిదేవి అధ్యక్షులు, ఆం.ప్ర. రచయితల సంఘం
స్వీకర్త సోమేపల్లి విజయలక్ష్మి
సమీక్ష రాచమళ్ళ ఉపేందర్ కవి, రచయిత
స్పందన నానా కవి

మధ్యాహ్నం 1.15 గంటలకు భోజన విరామం

మధ్యాహ్నం 2.30 గంటల నుండి



రమ్యభారతి ఆధ్వర్యంలో
చిన్న కథలకు
15వ సోమేపల్లి సాహితీ పురస్కారాలు

అధ్యక్షులు
పొన్నూరు వెంకటశ్రీనివాసులు
అధ్యక్షులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం

ముఖ్య అతిథి
కాట్రగడ్డ దయానంద్
ప్రముఖ రచయిత

న్యాయ నిర్ణేత: విహారి గారు

సభలో 'ప్రాతఃస్మరణీయులు' పుస్తకావిష్కరణ వుంటుంది

ఆహ్వాన కమిటీ
చలపాక ప్రకాష్ • ఎస్.ఎం. సుభాని • బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి
నానా • శర్మ సి.హెచ్ • కోపూరి పుష్పాదేవి • శ్రీ వశిష్ఠ


# 7న నల్గొండలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన

నల్గొండ, డిసెంబర్ 5: ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఈ నెల 7వ తేదితో సంవత్సరం నిండుతున్న సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కన "రాజీవ్ ప్రాంగణం" లో లక్ష మందితో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ నెల ఏడో తేదిన జరిగే ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సిఎం ప్రారంభించే అభివృద్ధి కార్యక్రమాలను ,శంఖుస్థాపన ప్రదేశాలను , సభ ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు.. అనంతరం నూతన వైద్య కళాశాల వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందుగా సుమారు వేయి కోట్ల రూపాయలతో చేపట్టిన బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ప్రారంభిస్తారని తెలిపారు. 2008 లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉదయ సముద్రం ప్రాజెక్టు కింద బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ మంజూరు కాగా, 80% పనులు పూర్తయ్యాయని, అయితే గత ప్రభుత్వ హయాంలో పనులు పూర్తి చేయలేదని ,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూటికి నూరు శాతం పనులను పూర్తిచేశామని తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని ,దీని ద్వారా గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని, నార్కెట్ పల్లి వంటి ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉన్న మండలానికి బ్రాహ్మణ వెల్లేముల ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

పెండింగ్ లో ఉన్న ఎస్ ఎల్ బి సి కి సైతం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకించి రాష్ట్ర ముఖ్యమంత్రి 4540 కోట్ల రూపాయలు పెంచి మంజూరు చేశారన్నారు. అమెరికా నుండి బోర్ మిషన్ కు సంబంధించి బేరింగ్ మంజూరు చేయించడం జరిగిందని, 4000 నుండి 6000 క్యూసెక్కుల నీటితో నాలుగు లక్షల ఎకరాలకు ఎస్ఎల్బీసీ ద్వారా సాగునీరు వస్తుందని తెలిపారు. నల్గొండ జిల్లాకు శాశ్వత పరిష్కారం కానున్నదని, శ్రీశైలం డెడ్ స్టోరేజ్ ద్వారా సాగునీటిని తీసుకోవచ్చుని తెలిపారు.

అనంతరం ముఖ్యమంత్రి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో యూనిట్ -2 ఎనర్జైజేషన్ ప్రారంభం తర్వాత నల్గొండ జిల్లా కేంద్రంలో ఎస్ ఎల్ బి సి గంధం వారి గూడెం వద్ద 275 కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభిస్తారన్నారు. ,అంతేగాక అక్కడే 40 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలో సెట్విన్ ద్వారా మహిళలకుద్దేశించిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్నీ ప్రారంభిస్తారని, లైబ్రరీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, కంగల్, తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలు మంజూరయ్యాయని, వాటికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అలాగే నార్కెట్పల్లి, దామరచర్ల మండలాలకు డిసెంబర్ 9 తర్వాత జూనియర్ కళాశాలలు మంజూరు చేస్తూ జీఓ రానుందని మంత్రి వెల్లడించారు.

పదికోట్ల రూపాయలతో ఎల్లారెడ్డిగూడెం వద్ద టూరిజం ద్వారా హరిత హోటల్ నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 500 రూపాయలకే ఎల్పీజీ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కింద 3600 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, రుణమాఫీ కింద 25 వేల కోట్ల రైతుల రుణాలు మాఫీ చేశామని, సంక్రాంతి తర్వాత రైతు భరోసాను ముఖ్యమంత్రి ప్రకటించనున్నారని, వచ్చే నెలలో మూసి ప్రక్షాళన కోసం 25 వేల కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచి దశలవారీగా మూసి ప్రక్షాళనచేపట్టనున్నామని తెలిపారు.

నల్గొండలో ఎస్ ఎల్ బి సి గంధం వారిగూడెం మెడికల్ కళాశాల పక్కన " రాజీవ్ ప్రాంగణంలో" నిర్వహిస్తున్న బహిరంగ సభకు లక్ష మంది ప్రజలు హాజరుకానున్నారని, ప్రజలందరూ స్వచ్చందంగా పెద్ద ఎత్తున వచ్చి ప్రజా పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ ,అధికారులను ఆదేశించారు.

మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్,ఆర్డీవో అశోక్ రెడ్డి,డి ఎస్ పి శివారాం రెడ్డి, తదితరులు ఉన్నారు

# తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు బిగ్ షాక్

## -బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బిజెపి నేత, మాజీ ఎంపీ సోయం బాబురావులు కాంగ్రెస్ లో చేరిక



హైదరాబాద్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )శ్రీ; తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు షాక్ తగిలింది. ఆ రెండు పార్టీల నుంచి కీలక నేతలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం నాంపల్లిలోని గాంధీ భవన్ లో బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బిజెపి నేత, మాజీ ఎంపీ సోయం బాబురావులు కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా వారికి పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ హస్తం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కాగా, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొంతమంది తమతో టచ్ లో ఉన్నారని, త్వరలోనే కాంగ్రెస్ చేరబోతున్నారని ఇటీవల పలువురు మంత్రులు చెప్పిన సంగతి తెలిసిందే. దీంతో త్వరలోనే కాంగ్రెస్ లో మరిన్ని చేరికలు ఉండే అవకాశం ఉంది.

# ప్రారంభానికి సిద్ధమైన ఎకో పార్క్



హైదరాబాద్, డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్) హైదరాబాద్ నగర శివారులో నిర్మిస్తున్న కొత్వాల్?డ ఎకో పార్క్ ప్రారంభానికి సిద్ధమవుతోంది. డిసెంబరు 9న ఈ ఎకో పారు ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ సమాసంలోని ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకొని సుమారు 85 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఏకో పార్క్‌ను నిర్మిస్తున్నారు. ఈ పార్కులో తొలిదశ పనులు పూర్తయ్యాయి. ఫస్ట్ ఫేజ్ లో ఎకో పార్కులో పక్షుల గ్యాలరీ, ఎలివేటెడ్ వాక్వే, వివిధ రకాల పూల మొక్కలతో ఉన్న పార్క్, బటర్ఫ్లై పార్క్, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గార్డెన్ అందుబాటులోకి రానున్నాయి. సెకండ్ ఫేజ్ కింద థీమ్ పార్కులు, అక్వేరియం, ఇతర ప్రకృతి అందాలను పర్యాటకులకు మధురానుభూతిని పంచనున్నాయి. ఈ పార్క్‌లో 2.5 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఎలివేటెడ్ వాక్ ఏరియా ఉంది. సముద్ర జీవులతో అక్వేరియం ఏర్పాటు చేస్తున్నారు. లగ్జరీ రిసార్టు, మినీ కన్వెన్షన్ సెంటర్ను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ప్రకృతి రమణీమైన ల్యాండ్ స్కేపింగ్ ఇక్కడ స్పెషల్ అని చెప్పాలి. వివిధ రకాల ఆటలు, సాహసాలతో అడ్వెంచర్ జోన్ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఎకో పార్కు 2022 అక్టోబర్ 12న నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన్ చేశారు. దేశంలోనే అతిపెద్ద అక్వేరియం ఎకో పార్క్ ను ఏర్పాటు చేయబోతున్నామని, ఇది నగర ప్రజలకు అహ్లాదాన్ని పంచుతుందని కేటీఆర్ ఇప్పట్లో వెల్లడించారు. నీటిలో నడిచే అనుభూతి ఉండేలా హిమాయత్ సాగర్పై ఏర్పాటు చేస్తామని చెప్పారు. కొత్వాలూడ వద్ద 85 ఎకరాల్లో రూ.75 కోట్లతో ఏర్పాటు చేయాలని సంకల్పించారు. ఆ బడ్జెట్ రూ.300 కోట్లకు పెరిగింది. ఐటీ కారిడార్, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానం చేసే ఔటర్ రింగురోడ్డును ఆనుకొని దీన్ని నిర్మిస్తున్నారు. ఇందులో ఎంతో ఆకర్షణీయమైన ల్యాండ్ స్కేపింగ్, గుట్టల మధ్య హాయిగా నడిచేందుకు బోర్డు వాకితో పాటు దేశంలోనే అతి పెద్ద అక్వేరియం. ఏవీయర్ (పక్షి శాల) కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టారు.

# ఈనెల 11 నుండి వైసీపీ పోరుబాట

అమరావతి డిసెంబర్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సమస్యపై నిర్లక్ష్యం వహించడాన్ని నిరసిస్తూ వైసీపీ పోరుబాటకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.చంద్రబాబు ప్రభుత్వంపై నిరసన తేదీలను ఖరారు చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 11న ర్యాలీలు, కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేయాలని నాయకులకు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ధాన్యానికి మద్దతు ధర, ఉచిత పంటల బీమా పునరుద్ధరణ, రూ. 20 వేల పెట్టుబడి సాయం, డిసెంబర్ 27న పెంచిన కరెంటు ఛార్జీలపై , జనవరి 3న ఫీజు రియింబర్స్‌మెంట్ అంశంపై ఆందోళనలు చేపట్టాలని సూచించారు

# సాయం అందించనందుకు కేరళలో రాజ్‌భవన్ ముట్టడి



తిరువనంతపురం డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: వాయ్ నాడ్ జిల్లా లో కొండచరియలు విరిగిపడి బాధితులైన వారి పునరావాసం కోసం 'ఫెడరల్ ఎయిడ్' నిరాకరించినందుకుగాను వందలాది లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్(ఎల్ డిఎఫ్) కార్యకర్తలు కేరళవ్యాప్యంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల వైపు మార్చ్ చేశారు. రాజ్ భవన్ ను ముట్టడించారు. తిరువనంతపురంలోని రాజ్ భవన్ వద్ద రాష్ట్రవ్యాప్త ఆందోళనను ప్రారంభించిన సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ ప్రసంగిస్తూ బిజెపి నేతృత్వంలోని ఎన్ డిఏ ప్రభుత్వం ఇప్పటికీ నిర్వాసితులైన 2000 కుటుంబాలకు ఎలాంటి సాయం అందించ లేదన్నారు. ప్రకృతి విపత్తు నుంచి బయటపడిన వారిని జనజీవనప్రవంతిలోకి తేడానికి వారికి సరైన సాయం అందించాలన్నారు.

